# లోకంలో "క్రీస్తునందు"న్న జీవితం

# (Life "in Christ" in the World)

**లేఖన భాగం:** 1 కొరింథీ. 11:1-6.

## ఉపోద్ఘాతం

*జారులతో సాంగత్యము చేయవద్దని నా పత్రికలో మీకు వ్రాసియుంటిని. అయితే ఈ లోకపు జారులతోనైనను, లోభులతోనైనను, దోచుకొనువారితోనైనను, విగ్రహారాధకుల తోనైనను, ఏమాత్రమును సాంగత్యము చేయవద్దని కాదు; అలాగైతే మీరు లోకములోనుండి వెళ్లిపోవలసివచ్చును గదా?* *1 కొరింథీ. 5:9, 10.*

పౌలు కొరింథీయులకు ఇచ్చిన సలహా, "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి" (1 కొరింథీ. 11:1). పరిశుద్ధాత్మ చేత అతనికివ్వబడిన వేదాంతములను, నైతికతలను మరియు సాధకములను అకయలో పద్దెనిమిది నెలల పాటు బోధించాడు. లోపటి వారికి మరియు వెలుపటి వారికి అతడు ఏం బోధించాడో అలాగే ఒక మాదిరిగా జీవించాడు (1 కొరింథీ. 5:12, 13). "నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను ఎక్కువమందిని సంపాదించు కొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని" (1 కొరింథీ. 9:19) అని పౌలు చెప్పాడు. క్రైస్తవులు లోక ప్రజలతో మమేకమైనప్పటికి వారి దైనందిన జీవితాలలో సువార్త ఎలా పని చేసిందో అతడు తెలియజేసాడు. పౌలు "తాను క్రీస్తునందు నడుచుకొనిన విధమును వారికి జ్ఞాపకం చేయటానికి" తిమోతిని పంపాడు (1 కొరింథీ. 4:17). "ఆయన యందు నిలిచియున్న వాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొన బద్ధుడైయున్నాడు" (1 యోహాను 2:6) అని యోహాను చెప్పాడు.

మన వాక్య భాగాన్ని అర్థం చేసుకునే నిమిత్తం మనం మన క్రైస్తవ స్వాతంత్ర్యాన్ని గూర్చి ఏం నేర్చుకున్నామో జ్ఞాపకం చేసుకోవాలని కోరుకుంటున్నాం. మనం మోషే ధర్మశాస్త్రము వంటి ధర్మశాస్త్రము క్రింద లేము (రోమా 3:19, 20). మన ప్రవర్తన చేయతగినదిగా, నిర్మాణాత్మకముగా ఉండదగిన "అన్నిటియందు స్వాతంత్ర్యమున్న" చోట, క్రైస్తవులు జీవ నియమాన్ని కల్గియున్నారు. ఈ నియమాన్ని గురించి ప్రతి రైతుకు తెలుసు. ప్రతివ్యక్తి "స్వభావము" కొరకైన జీవనియమము, ప్రకృతి నియమానికి సంబంధించినదై వుంది. ఇది మన ఆత్మల జీవం కనిపించే పరిస్థితిని వివరిస్తుంది (రోమా 8:1, 2).

తల మీద ముసుకు మరియు పొడవైన తలవెంట్రుకలు లేదా పొట్టి తలవెంట్రుకలను గూర్చిన పౌలు సూచన "ఇక్కడ మరియు ఇప్పుడు" (వ్యాఖ్యాన సహితశాస్త్రం (hermeneutics) అనే దానికి ఎలా అన్వయించబడుతుందో మన వాక్య భాగం నుండి తెలుసుకోవాలను కుంటున్నాం. కొంత మంది ఈ రకమైన అధ్యయనాన్ని "ముందు జరిగిన చారిత్రక సంఘటనల" అంశానికి ముడి పెట్టారు. ఇది సంఘము జీవించిన స్థలము, సమయముయొక్క సంస్కృతికి విరుద్ధముగా దైవిక జీవనియమాలకు సంబంధించినది. మన వాక్య భాగంలో పౌలు మాట్లాడిన విషయాలు దేవుడు మనల్ని ఎలా సృష్టించాడు అనే దాని గురించేనా? లేదా గ్రహీతలు జీవించిన సమాజంలోని అనాగరిక పద్ధతులకు మాత్రమే ప్రాముఖ్యమైనవా? ఈ ప్రశ్నకు మనకొక జవాబు కావాలి.

"ముందు జరిగిన చారిత్రక సంఘటనలు" (historical precedents) అనే అంశంలోనికి వెళ్లటం అంటే ఇలాంటి ప్రశ్నలను అడగటమే; మనం ఆలోచిస్తున్న లేఖనం మనం ఏం నమ్మాలో లేదా మనం ఎలా ప్రవర్తించాలో స్పష్టంగా చెప్పకపోతే అప్పుడు అది జీవ నియమం అవుతుందా? మరొక ప్రశ్న ఏంటంటే, ఒక వేళ ఈ విషయం గనుక వృత్తాంతంలో ఒక భాగంగా తెలియజేయబడితే క్రైస్తవులమైన మనం దీనిని ఆచరించే విషయంగా పరిగణించాలా? ఇది మన ప్రభువు ఆజ్ఞా? ఇది మనం మేధావులకు వదిలిపెట్టే సంగతిగా అనిపించవచ్చు. అయితే పౌలు, "జ్ఞాని యేమయ్యెను? శాస్త్రి యేమయ్యెను?" (1 కొరింథీ. 1:20) అని అడిగాడు. పౌలు విభజన సమస్యను పరిష్కరించాలని వ్రాస్తుండగా ఉన్నత శిక్షణ ఇచ్చే మత సంస్థలు ఆ సమస్యను తగ్గించటంలో పూర్తిగా విఫలమయ్యాయి. వాస్తవానికి, జ్ఞానులున్న సంస్థలు మరెంతో మంది అతిశయపడే వారిని తయారు చేసాయి (1 కొరింథీ. 3:18-23). మత ప్రజలు ఇంకా పురుషుల చుట్టూ -ఇప్పుడైతే స్త్రీల చుట్టూ కూడా తిరుగుతున్నారు.

ఎంచుకున్న వాక్యానికంటే ఎక్కువ ఒక విశాల దృశ్య సందర్భంలో ముందు జరిగిన చారిత్రక సంఘటనలను గూర్చి మనం ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఈ పాఠంలో మనం కొరింథీ సంఘసభ్యులు జీవించిన సంస్కృతిని చూద్దాం. దీనికి సంబంధించి మనకు పౌలు పత్రికలో సమాచారం ఉంది. కొరింథీ సంస్కృతిలో ఏం జరుగుతుందో అతడు చాలా విషయాలు చెప్పాడు. వాస్తవానికి, ఈ పాఠానికి ఉన్న పేరును సమర్థించటానికి 1 కొరింథీ పత్రికలోని మొదటి పది అధ్యాయాలను తిరిగి చూడటమే ఈ పాఠంలో ఒక ఉద్దేశం. క్రైస్తవులకు ప్రపంచ దృక్పథాన్ని గూర్చి ఒక స్పష్టమైన దృష్టి అవసరం. దయచేసి 3వ భాగం, నాలుగవ పాఠంలోని ఉపోద్ఘాత మందున్న చార్ట్‌ను చూడండి. మనం ఇప్పటికే అధ్యయనం చేసిన దీనిలోని కొంత సమాచారాన్ని తిరిగి మరలా చూస్తాం. ఆ తర్వాత ఇప్పటికే స్పష్టంగా స్థాపించబడిన దైవిక సూత్రాల వెలుగులో మన వాక్య భాగమందున్న విషయాలను ఆలోచిద్దాం.

## పాఠం

సోక్రటీసు, ప్లాటో మరియు అరిస్టాటిల్ చేత ప్రభావితం చేయబడిన సంస్కృతిలో కొరింథీ సంఘసభ్యులు జీవించారు. వారు భౌతికమైన దానికంటే ఆత్మీయమైన దానికి అర్థాన్ని ఏర్పరచటానికి

లేదా భావాన్ని ఇవ్వటానికి ప్రయత్నించారు. పునర్జన్మలో వాడబడే దేహాంతరపు సిద్ధాంతం అభివృద్ధి అయ్యేలా పైథాగరస్ సహాయం చేసాడు. క్రీ.పూ. 3వ శతాబ్దంలో ఎపికూరీయులు పరమాణువులను గూర్చిన డెమోక్రిటస్ ఆలోచనా విధానాన్ని అనుసరించారు. ఆత్మ మరియు శరీరాన్ని గూర్చి జీవ/ అజీవ సిద్ధాంతం ఈ "మనుష్య జ్ఞానం" నుండే వచ్చింది. జైన మతం ఈ సిద్ధాంతములో మరియు 1 యోహానులోని క్రీస్తు విరోధిలో వేళ్ళూనుకొంది. సంతోషాన్ని వెదికి బాధను తప్పించుకోవడమే ఎపికూరీయుల గురి. పౌలు కొరింథుకు రాక మునుపు అతడు ఏథెన్సులో మార్స్‌హిల్‌పై ఒక సభకు ఆహ్వానించబడినప్పుడు ఎపికూరీయులకు సవాలు విసిరాడు (అపొ. కార్య. 17:16-23).

అదే సభలో పౌలు స్తోయికులకు కూడా సవాలు విసిరాడు. వారి ఆలోచన క్రీ.పూ. 3వ శతాబ్దంలో జెనో తత్వంలో మూలాన్ని కలిగియుంది. స్తోయికుల మతం అనేది సెనెకా చేత మరియు ఆ తర్వాత క్రీ.శ. 2వ శతాబ్దంలో మార్కస్ ఆరేలియస్ చేత బాగా ప్రాచుర్యం పొందింది. ఒక వ్యక్తి తాను పుట్టక ముందే మానవాళి కోసం తీర్పు నిర్ణయించబడినదని చెప్పటంతో కాల్వినిస్టులు ఈ తత్వవేత్తలను హెచ్చించి ఉంటారు. స్తోయికుల యొక్క చివరి మాట ఏంటంటే "ఏమి జరుగబోతుందో అది జరుగుతుంది," దానితో పోట్లాడవద్దు మరియు ఫిర్యాదు చేయవద్దు అనేది వారు జీవించిన జ్ఞానమై వుంది.

క్రైస్తవులు, మానవ జ్ఞానం చేత పరిపాలించబడుతున్న లోకంలో జీవిస్తున్నారు. మనం "క్రీస్తునందు"న్న దేవుని జ్ఞానంలో వున్నంత సేపు ఈ లోకంలో జీవించగలం. అయితే, మానవ జ్ఞానం కొరింథీ సంఘంలోకి చొరబడింది. అది విభజనలకు కారణమ యింది (1 కొరింథీ. 1:10-12). అది పాత సామెతలాగా ఉంది; "ఓడ సముద్రంలో ఉండవచ్చు కాని సముద్రం ఓడలో ఉండకూడదు." మొదటి శతాబ్దములో జ్ఞానితో, శాస్త్రితో మరియు మేధావితో ఉన్న సమస్య ఏంటంటే వారు నజరేయుడైన యేసులో **దేవుడ్ని చూడటానికి** విఫలమవ్వటమే. "అది లోకాధికారులలో ఎవనికిని తెలియదు; అది వారికి తెలిసియుండిన యెడల మహిమా స్వరూపియగు ప్రభువును సిలువ వేయక పోయి యుందురు" (1 కొరింథీ. 2:8). ప్రజలెప్పుడైతే దేవుని గూర్చిన సత్యాన్ని అడ్డగిస్తారో, అప్పుడు వారు తమ సహజ అక్కరలను తీర్చుకోవడానికి సరైన నడిపింపును కలిగియుండరు (రోమా 1:18-20). వారు అసహజమైన మార్గాలను వెదకేలా దురాశ వారిని త్రోస్తుంది కాని దురాశ ఏ మాత్రం సంతృప్తి పరచబడదు (రోమా 1:26, 27).

లైంగిక దుర్నీతి లోకమంతటా హద్దుమీరిపోయింది. వైర్‌లెస్ చిత్రాల రాకతో చిన్న పిల్లలకు వ్యతిరేకంగా జరిగే లైంగిక సంబంధమైన నేరాలతో లోకం అట్టుడుకిపోతుంది (1 కొరింథీ. 6:9, 10). ఒక్కొక్కరు స్వంత భాగస్వామిని కలిగియుంటే ఈ పరిస్థితిలో కూడా క్రైస్తవులు జీవించగలరు (1 కొరింథీ. 7:2). సంఘము సహవాసమైయుండగా, మన జీవితాలలో ఒకరితో ఒకరం మరియు దైవత్వంతో సంబంధాన్ని కలిగియుంటాం. మన సహవాసంలో దుర్నీతి పరులను సహించలేము. సంఘము అతని లేక ఆమె ప్రయోజనార్థం మరియు సభ్యుల రక్షణ నిమిత్తం "అట్టి వానిని సాతానునకు అప్పగింపవలెను" (1 కొరింథీ. 5:5).

అవును, కోర్టువారు ఎంత ప్రయాసపడినా కోర్టులు భక్తిహీనమైనవి. పై విధంగా చెప్పింది చేయడం క్రైస్తవులకు మంచిది. మనం ఒక సహోదరునితో అన్యాయంగా వ్యవహరించ బడుతున్నా మని భావిస్తే పరిశుద్ధులు ఆ సంగతిని విచారించేలా చూడాలి. మనం "అపరిశుద్ధమైన" లోకంలో జీవిస్తున్న పరిశుద్ధులం (1 కొరింథీ. 6:2). క్రైస్తవులు భక్తిహీనులకు వ్యతిరేకంగా తుపాకీలతో మరియు బాంబులతో యుద్ధానికి వెళ్లరు; అయినప్పటికి, మనం నిరంతరం యుద్ధం చేస్తున్నాము (2 కొరింథీ. 10:4, 5). వారు మన శరీరాలను లోపరచుకోవచ్చేమో కాని మన ఆత్మలను లోపరచుకోలేరు (1 కొరింథీ. 7:20-24). లోకంలో పరిస్థితి బాగుపడదు, ఎందుకంటే వారు తమ స్వాభావిక అవసరతల కోసం సంతృప్తిని పొందటానికి ప్రయత్నించినప్పుడు వారి పాపాలు వారిని జయిస్తాయి (1 కొరింథీ. 5:9, 10). వారు తమ అవసరతలను తీర్చుకునే విధానం దేవుని జీవ నియమ ప్రకారం ఉండనంత వరకు అది అక్రమమైనదిగా ఉంటుంది. దేవుడు తన కుమారుని వ్యక్తిత్వంలో మానవాళికి జీవ నియమాన్ని ఇచ్చాడు (యోహాను 1:1-5). లోకంలోని ప్రజలు యేసును కనుక్కోనంత వరకు వారు ఇప్పుడు లేదా తర్వాత జీవించటానికి రక్షించబడలేరు.

ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ యొక్క వివాహం అనేది సంఘంలో ఎంత పవిత్రమో అలాగే ఇది లోకంలో ఉన్న ప్రజలకు కూడా అంతే పవిత్రం. ఏదెను తోటలో దేవుడు వివాహ నిబంధనను నియమించాడు (ఆది. 2:22-24). చరిత్రలో ఆయన పరిత్యాగాన్ని (divorce) మరియు బహు భార్యత్వాన్ని (plurality of wives) అనుమతించినప్పటికినీ, "మొదటి నుండి అలా లేదు," దేవుని అసలైన నిబంధన నేటికీ మారలేదు (మత్తయి 19:3-9; 1 కొరింథీ. 7:17, 39). ప్రజలందరికీ వర్తించటానికి వివాహ నిబంధన కోసం మంచి కారణం ఒకటి ఉంది. లింగ బేధమున్న ప్రజల్ని (స్త్రీ పురుషులను) ఒక దగ్గరికి తీసుకురావడం అనేది లైంగిక సంబంధం కోసం, దేవుడిచ్చిన వాంఛ కారణం. ఇద్దరు ఒకరుగా మారుతున్నప్పుడు ఇది సంతోషింపతగిందిగాను మరియు వాంఛతో కూడుకున్నది గాను వుంటుంది; అయితే, ఇదే సంతోషం కొన్ని సార్లు ఇద్దరిని ముగ్గురుగా తయారు చేస్తుంది. ఒక బిడ్డ జన్మించటం జరుగు తుంది. ఆ బిడ్డ లోకంలో ఉన్న దంపతులకు జన్మించిందా లేదా "క్రీస్తునందు"న్న దంపతులకు జన్మించిందా అనేది విషయం కాదు, ఎందుకంటే, ప్రతి శిశువు యొక్క ఆత్మ దేవుని యొద్ద నుండి వస్తుంది (హెబ్రీ. 4:12; యెషయా 43:6, 7).

పౌలు 1 కొరింథీ. 7:14లో మాట్లాడుతున్నప్పుడు తన మనస్సులో రెండు విషయాలు వుండియుండవచ్చు -వివాహ పవిత్రత మరియు ఒకరు విశ్వాసి మరొకరు అవిశ్వాసిగా వున్న దంపతులకు పుట్టిన పిల్లలు. ఇది ఒక తలంపు కావచ్చు; లోకంలోని వివాహ వ్యవస్థ దేవుని చేత తయారు చేయబడింది. ఒక వేళ అవిశ్వాసి యొక్క భాగస్వామి ఇప్పుడు "క్రీస్తునందు"న్నప్పటికి, ఆ అవిశ్వాసి వివాహం ఇంకా చెల్లుబాటు లోనే ఉంటుంది. అవిశ్వాసిగా వున్న భాగస్వామి ఇంకా "వెలుపటివారు"గా ఉండటం జరుగుతుంది (కొరింథీ. 5:5, 12). వారు (అతడు లేక ఆమె) సాతాను రాజ్యానికి సంబంధించిన వారైయున్నారు. అయినా సరే, అవిశ్వాసి మరియు విశ్వాసి "వివాహంలో" ఒకరుగానే వుంటారు. అవిశ్వాసి పవిత్రపరచబడటం జరుగుతుంది, ఎందుకంటే వివాహ నిబంధన ఈ క్రొత్త సంబంధంలో అతనికి గాని ఆమెకు గాని చెల్లనిదిగా మారదు.

అతడు లేక ఆమె అవిశ్వాసి గనుక, వారు రక్షించబడిన గుంపుకు చేర్చబడలేదు (అపొ. కార్య. 2:47). అయినా వారు తమ వివాహంలో పరిశుద్ధపరచబడ్డారు మరియు వారి భవిష్యత్తు పిల్లలు పరిశుద్ధులైయుంటారు. క్రైస్తవ భర్తే గాని క్రైస్తవ భార్యే గాని తమ భాగస్వామి దేవుని వాక్యాన్ని వినడానికి ఇష్టపడనివారైనప్పటికినీ వారు విశ్వాసులుగా మారగలిగేలా ప్రయత్నాన్ని చేయడం మాత్రం వదలకూడదు. వారు ఇంకా నిరీక్షణ ఎలా కలిగియుంటారో పేతురు మనకు చెప్తున్నాడు (1 పేతురు 3:1-7)

అయినప్పటికి, ఒక వివాహ సంబంధంలోని ఒక వర్గం (భాగస్వామి) మరొక వర్గాన్ని (భాగస్వామి) లోక రాజ్యంలో వదిలివేసి తాను దేవుని రాజ్యంలోకి బదిలీ అయినప్పుడు, దేవుడు ఆ వివాహనిబంధనను చెల్లనిదిగా చేయడానికి ఇది కారణమవుతుంది. లైంగిక సంబంధమనే సంతోషంతో వారిక ఏ మాత్రం వివాహం చేసుకున్న వారుగా ఉండరు. వారు అలా వివాహం చేసుకుని బిడ్డ పుట్టడం జరిగిన తర్వాత కూడా అలాగే ప్రవర్తిస్తే వారి సంతానం ఎలా అక్రమమైన సంతానంగా ఉంటుందో మనం అర్థం చేసుకొనగలం. 1 కొరింథీ. 7:14లో పౌలు చెప్పింది ఇదే కావచ్చు. అయినప్పటికి, ఒక భాగస్వామి క్రైస్తవుడు అయినప్పుడు, దేవుడు ఆ వివాహబంధాన్ని "చెల్లనిదిగా చేయడు" గనుక లైంగిక సంబంధాలు పరిశుద్ధమైనవే.

"పౌలు ఏథెన్సులో వారి (తిమోతి మరియు సీల) కొరకు కనిపెట్టుకొని యుండగా, ఆ పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచినందున అతని ఆత్మ పరితాపము పట్టలేకపోయెను" (అపొ. కార్య. 17:16). యేసుక్రీస్తును గూర్చిన వర్తమానానికి అతి చిన్న స్పందన పొందిన తర్వాత, అతడు కొరింథుకు వెళ్ళి యూదుల సమాజ మందిరములో బోధించాడు. యూదుల అతనిని అంతంత మాత్రముగా స్వీకరించి దూషించటంవలన, అతడు అన్యుల యొద్దకు వెళ్లాడు, " కొరింథీయులలో అనేకులు విని విశ్వసించి బాప్తిస్మము పొందిరి" (అపొ. కార్య. 18:8). ఏథెన్సులో కంటే కొరింథులో తక్కువ ఆలయాలు మరియు విగ్రహాలు వున్నాయని నమ్మటానికి కారణం ఏమీ లేదు. బహుశా, వారు జ్ఞానములో కొంచెం తక్కువవారై వుంటారు.

విగ్రహారాధన పెద్ద మతంగా ఉన్న దేశంలో, కల్పిత గాధలు, చేతబడి, దయ్యాలు, ఆచారాలు, కలిసొస్తే మ్రొక్కుబడి చెల్లించటం, శుభప్రదమైన రోజులు, శబ్దాలతో కూడుకున్న పండుగలు మొదలగువాటితో అతిగా పెనవేయబడిన సంస్కృతి యొక్క చిక్కును మనం ఎదురు చూడవచ్చును. అన్యులలో నుండి మార్పు చెందిన వారందరికి వారు నమ్రతతో నేర్చుకునే సమయంలో ఇవన్నీ వారిమీద కుప్పగా పోయబడివుండివుంటాయి. వారు తమ ఇళ్లల్లో మరియు వీధుల్లో పెరిగిన వాతావరణాన్ని బట్టి వారికున్న మంచి చెడ్డల జాబితా వృద్ధి చెందింది. ప్రజలందరి మనసాక్షి ఈ జాబితా నుండే పని చేస్తుంది. మానవుని మనస్సాక్షి చాలా సూక్ష్మమైన సామర్థ్యం గలది, ప్రత్యేకంగా అది యేసుక్రీస్తు రక్తం చేత అవమానం నుండి కడుగబడినప్పుడు మరింత సూక్ష్మమైన సామర్థ్యం గలదైయున్నది (హెబ్రీ. 9:14).

పట్టణంలో ఇంకా అనేక ఇతర దేవతలు ఉన్నను మనకు "దేవుడు ఒక్కడే, ప్రభువు ఒక్కడే మరియు ఆయన యేసుక్రీస్తు" అని కొరింథులోని ఈ క్రొత్త క్రైస్తవుడు ఇప్పుడు అర్థం చేసుకుంటాడు. పౌలు వాడిన పదసముదాయం "మనస్సాక్షి నిమిత్తము." (1 కొరింథీ. 10:25, 28). వారి స్నేహితులు గాని బంధువులు గాని భోజనానికి పిలిచినప్పుడు "క్రీస్తునందున్న" ఈ పసివారికి ఇలాంటి సవాలు ఎదురవుతుంది. విగ్రహారాధన చేత అధిగమించబడిన సంస్కృతి ఉన్న దేశాలలో క్రైస్తవుడు ఎదుర్కొనే ప్రశ్న, నేనేం అనుమతించాలి మరియు నేనెక్కడ విభజన రేఖ గీయాలి? ఈ రెండు ప్రశ్నలకు జవాబు నివ్వడానికి కొరింథీయులకు సహాయం చేయాలని పౌలు ప్రయత్నించాడు. పౌలు తన పత్రికలో దీనికి చాలా ఆసక్తిని చూపించాడు గనుక నేటికి క్రైస్తవులకు ఇది ఒక కొనసాగే సవాలుగా ఉందని మనం అర్థం చేసుకొనగలం. మనం మన మనస్సాక్షిని శుద్ధిగా ఉంచుకోవాలి ఎందుకంటే అది మనల్ని ఖండించినప్పుడు అది మన నుండి మహిమను దొంగిలిస్తుంది. మహిమ కొరకైన అవసరత యుక్తిగలదైయున్నది అయితే ఎప్పటికి దృఢమైన స్వాభావిక వాంఛగా ఉంటుంది.

1 కొరింథీ. 9:21లో సువార్త యొక్క ఉపదేశకునికి మరియు బోధకునికి పౌలు జవాబును తెలియజేసాడు. మనం జీవ నియమాన్ని ఎన్నడూ ప్రక్కన పెట్టలేదు. అలా చేస్తే అది దేవుడు ప్రకృతి చట్టాన్ని ప్రక్కన పెట్టినట్టు అవుతుంది. పరిపక్వత చెందిన క్రైస్తవులు కొంతమందినైనా రక్షించాలనే ఉద్దేశంతో ప్రజలందరికీ అన్ని విధాలుగా మారగలరు, కాని ఇది క్రొత్త క్రైస్తవులకు ప్రాణాంతకముగా ఉంటుంది. అయితే, పరిపక్వతచెందిన క్రైస్తవులు మనకున్న గొప్ప

స్వాతంత్ర్యముతో ఏం చేయాలి? లోక రాజ్యంలో ఉన్న పాపులందరినీ గూర్చి మనం ఏం చేయాలి? మనం "ప్రక్కన పెట్టడాన్ని" సాధకం చేయాలి. ప్రజలందరికీ అన్ని సంగతులుగా మారటం అంటే పౌలు భావం ఇదే. పౌలుకు స్వాతంత్ర్యాన్ని ఇచ్చిన క్రొత్త నిబంధన తనను "ప్రక్కన పెట్టిందని" అతనికి తెలుసు. యేసును క్రీస్తుగా తృణీకరించటంలో యూదులు తప్పు చేసారని అతనికి తెలుసు (1 కొరింథీ. 9:20). అన్యులు పాపులని అతనికి తెలుసు, కాని అతనికి తెలిసిన దానిని ప్రక్కన పెట్టాడు గనుక అతడు వారికి సువార్తను బోధించగలిగాడు. తనకున్న స్వాతంత్ర్యాన్ని విడిచిపెట్టి తన శ్రోతలు "పాపంలో పడిపోయిన" లోకంలోనికి వెళ్ళాడు. వారి ప్రపంచ దృక్పథంతో అతడు మమేకం కాగలిగాడు. అతడు మమేకమై వినడం అభ్యసించాడు. ఈ విధంగా అతడు కొంత మందిని రక్షించగలిగాడు. ఆ తర్వాత అతడు తాత్కాలికంగా తాను "ప్రక్కన పెట్టిన" వాటిని గూర్చి మారుమనస్సు పొందిన వారికి బోధించేవాడు.

పేదలకు పరిశుద్ధుల కొరకైన చందాతో పౌలు యెరూషలేముకు వచ్చినప్పుడు అతడు సాధకం చేసింది "ప్రక్కన పెట్టడమే (bracketing). అపొ. కార్య. 21:20-24 చూడండి. కొరింథీయులు తన పట్ల ప్రేమతో ప్రతిస్పందించనప్పుడు కూడా అతడు తన బాధను, ప్రేమను ప్రక్కన పెట్టగలిగాడు (2 కొరింథీ. 6:11-13). మన దగ్గర లేని దానిని మనం వదలి వేయలేము. లోకంలోని ప్రజలకు స్వాతంత్ర్యాము లేదు, కాబట్టి, వారు దానిని విడిచి పెట్టలేరు. క్రైస్తవులు స్వతంత్రులై యున్నారు (గలతీ. 4:31-5:1). మనం క్రీస్తునందున్న మన బలహీన సహోదరుల కోసం మన స్వాతంత్రాన్ని విడిచి పెడతాం (1 కొరింథీ. 8:12, 13). మనం స్వతంత్రులు కాని ప్రజలకు సువార్త చెప్పటానికి ఇప్పుడు మన విశ్రాంతిని విడిచి పెడతాం, అందువలన దేవుడు వాగ్దానం చేసిన విశ్రాంతిని మనం కలిగియుండ గలుగుతాం (హెబ్రీ. 4:9). ఇది క్రైస్తవులకు అప్పగింపబడిన పని, ఎందుకంటే ఇది ఇంకా లోక రాజ్యంలో ఉన్న ప్రజల కోసం క్రీస్తు పనియై వున్నది. మనం క్రీస్తును పోలియున్నాము.

క్రైస్తవులు కొన్ని విషయాలను విడిచిపెట్టరు, మనం మన పాపపు స్వభావాన్ని **విడిచిపెట్టము** (1 కొరింథీ. 5:5). మనం "దేనిచేతను లోపరచు కొనబడనొల్లం" (1 కొరింథీ. 6:12). మన జీవ నియమాన్ని విడిచిపెట్టం, ఎందుకంటే అది మన బహుమానానికి నడిపించే దారి పటమై వుంది (1 కొరింథీ. 9:18, 21, 27). ఈ మొదటి పది అధ్యాయాల పునఃపరిశీలన మనల్ని మన వాక్య భాగం 1 కొరింథీ. 11:1-16 లోకి తీసుకు వస్తుంది. కొరింథీ క్రైస్తవులు అడుగబడినట్లుగా మనం పౌలును వెంబడించము. మనం క్రీస్తునే వెంబడిస్తాం ఎందుకంటే ఆయనే మనకు శిరస్సు.

> *ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసికొనవలెనని కోరుచున్నాను.* *1 కొరింథీ. 11:3.*

మనకిష్టమయితే, పైన "ఏరుకొను క్రమాన్ని" (peck order) ప్రక్కన పెట్టము. ఇది కోళ్ల గూడు ముచ్చట, కోడిపెట్టలను పరిశీలించడం ద్వారా అవి మాట్లాడుకునే తీరును మనం అర్థం చేసుకోగలం. అవి ఒక దానిని మరొకటి అంగీకరించే హోదా వచ్చే వరకు అతి సున్నితంగా పొడుచుకోవడాన్ని బట్టి అవి పెద్దరికాన్ని వృద్ధి చేసుకుంటాయి. సంగతులు ప్రారంభంలో ఎలా వున్నాయో అనే దానిని గూర్చే పౌలు ప్రకటన. ఇశ్రాయేలు ఒక దేశంగా చేయబడక ముందు ఇశ్రాయేలీయుల చరిత్రలో దేవుడు ఏర్పాటు చేసిన క్రమం ఇదే (ఆది. 2:7, 18; 7:1; 12:1; 17:1, 2; 49:1; నిర్గమ. 3:1, 10; ద్వితీయోప. 34:9; న్యాయాధి. 1:1). దీనంతటిలోని విషయం ఏమిటంటే, దేవుడు ఒక క్రమాన్ని ఏర్పాటు చేసాడు, అది దేవుడు, క్రీస్తు, పురుషుడు మరియు స్త్రీ. దేవుడు మానవులను ఎలా ఏర్పరచుకున్నాడో మరియు చరిత్రలో ఆయన తన ఏర్పాటులో ఎలా పని చేసాడో అనే వాటిని గూర్చిన దేవుని వృత్తాంతమే బైబిలు గ్రంథం. యూదుల చరిత్రలో అతల్యా అన్యాయంగా సింహాసనాన్ని ఆక్రమించుకునే కథ ఒక విచారకరమైన కథ (2 రాజులు 11:1-16). అయినప్పటికి, దేవుడు తన ప్రజల్ని పరిపాలించటానికి రాణుల్ని ఎన్నుకోలేదని మనస్సుకు వస్తుంది.

స్త్రీ పురుషులను గూర్చి పౌలు ప్రకటించిన క్రమం కొరింథులో ఒక సంస్కృతి పరమైన వింత ఏమీ కాదు. అది పౌలు జ్ఞానం కాదు. అది దేవుని జ్ఞానం. మనం పాత నిబంధన అని పిలిచే దానిలో అది అలాగే పని చేసినది. మరియు క్రొత్త నిబంధనలో కూడా అదే క్రమం కొనసాగింది. యేసు తనకు అపొస్తులులుగా ఉండటానికి **పన్నెండు మంది పురుషులను** ఎన్నుకున్నాడు. సంఘాన్ని కాయడానికి **పురుషులే** ఎన్నుకోబడ్డారు (అపొ. కార్య. 14:23; 1 తిమోతి. 3:1).

పైన చెప్పబడిన క్రమం మానవాళికి మరియు దైవత్వానికి సంబంధించి చరిత్రలో ఎలా వుందో మనం తెలుసుకున్నాం, కాని తల మీద ముసుకు మరియు వెంట్రుకల పొడవు అనే వాటికి చారిత్రత్మకంగా ముందు జరిగిన సంఘటనలు ఏమీ లేవు. మరెందుకని పురుష సభ్యుల కంటే స్త్రీలు వారి తలలపై ముసుకు వేసుకోవాలని పౌలు అంతగా చెప్పాడు? మనం అనేక సంగతులు చెప్పగలం, కాని వాస్తవం ఏమిటంటే ప్రపంచంలోని ఆ సమయానికి అకయ సంస్కృతిలో ముసుకు చాలా ప్రాముఖ్యం. నేడు వివిధ ప్రపంచ సంస్కృతులలో అవి ప్రాముఖ్యం. ఇవి కొంత మంది ప్రజల సంస్కృతిలో మరియు కొన్ని సంఘాల్లో ప్రాముఖ్యం కావచ్చు. "అన్నియు చేయతగినవే" కాని క్రైస్తవలు తమకు మరియు ఇతరుల ప్రవర్తనకు ప్రయోజనాన్ని చేకూర్చాల్సి వుంది.

మనం ఎల్లప్పుడూ జవాబు చెప్పాల్సిన ఒక ప్రశ్న ఏమిటంటే, "ఈ విషయం జీవమునిచ్చు ఆత్మ నియమంలో భాగంగా ఉందా?" అలాగే మనం మాట్లాడే ఈ సంగతి మన ఆత్మలు ఎలా

అభివృద్ధి చెందుతాయో వాటిని గూర్చి వివరిస్తుందా? ప్రజలు దేవుని చేత ఎందుకు మరియు ఎలా సృష్టించబడ్డారు అని మనం వ్యవహరి స్తున్నామా? అది క్రీస్తు శరీరముయొక్క క్షేమము, ఆరోగ్యముతో వ్యవహరిస్తుందా? వీటిలో ఒకదానిని మనం చర్చిస్తున్నట్లయితే, మనం "ప్రక్కన పెట్టుటకు" స్వతంత్రులము కాము.

1 కొరింథీ. 11:8-12 మీద గలతీ. 3:26-29 చక్కటి వాఖ్యానంగా ఉంటుంది. మగ పిల్లల అందరి ఆత్మ దేవుని దగ్గర నుండి వచ్చెను. ఆడ పిల్లల అందరి ఆత్మ దేవుని దగ్గర నుండి వచ్చెను. దేవుడు మానవాళిని పురుషులుగాను మరియు స్త్రీలుగాను సృష్టించాడు (ఆది. 1:27). వారి ఆత్మలలో ఏ విధమైన వ్యత్యాసం లేదు; వ్యత్యాసమనేది వారి శరీరాలలోనే ఉంది. మెదడు శరీరంలో ఒక భాగం. ఒక స్త్రీ మేదస్సు మరియు ఒక పురుషుని మేదస్సు ఉన్నాయి. మనం మన శరీరాలలో జీవించుచుండగా వివిధ పాత్రలను పోషించటానికి దేవుడు మానవాళిని పురుషులుగాను మరియు స్త్రీలగాను రూపొందించాడు. మనం మన శరీరాల నుండి విడిపించబడినప్పుడు మనం మన విశేషమైన పాత్రల నుండి విడిపించబడతాం.

"ఎవడైనను కలహప్రియుడుగా కనబడినయెడల మాలోనైనను దేవుని సంఘం లోనైనను ఇట్టి ఆచారం లేదని వాడు తెలుసుకొనవలెను" (1 కొరింథీ. 11:16). కలహ ప్రియుడు అనే పదం ఫిలోనెయికోస్ అనే గ్రీకు పదం నుండి తర్జుమా చేయబడింది. దాని అర్థం మూర్ఖంగా ఉండటం. ఈ లేఖనం వివిధ రకాలుగా అర్థం చేసుకోబడింది. తల మీద ముసుకు మరియు పొడవైన వెంట్రుకలు మాత్రమే స్త్రీలకు సంఘ అభ్యాసం అని లేఖనం చెప్పిందా? లేదా కొంత మంది మూర్ఖులు లేక, కలహప్రియులుగాను ఉండవచ్చు కాని సంఘములో అట్టి ఆచారం లేదు. ఒక వేళ ప్రయోజనకరమైనది మరియు లాభదాయకమైనది అయితే "అన్నిటియందు స్వాతంత్ర్యము కలదు" అను సూత్రం నిలబడుతుంది. ఒక వేళ అది సమాజంలో ప్రమాణికమైన ఆచారం అయితే స్త్రీలు ముసుకు వేసుకుని ప్రార్థించటం, ప్రవచించటం వారికి ప్రయోజనం కాదు. సంఘము లోక సంబంధమైనది కాదు, అయితే "నశించిన దానిని వైదకి రక్షించే" (లూకా 19:10) యేసు పనిలో సభ్యులముగా లోకంలోని ప్రజలతో సాంఘీకరించబడాలి. ఆచారాలు జీవ నియమానికి వ్యతిరేకం కాకపోతే మనం వాటిని అశ్రద్ధ చేయము. "ఆజ్ఞాతి క్రమమే పాపము" (1 యోహాను 3:4).

## చర్చ కోసం ప్రశ్నలు

1. పౌలు ఈ పత్రికను వ్రాస్తున్న సమయంలో కొరింథులోని దేవుని సంఘాన్ని దర్శించటానికి తిమోతిని ఎందుకు పంపించాడు?
2. సంఘము ఎంత వరకు తన మాదిరిని అనుసరించాలని పౌలు విన్నపం చేస్తున్నాడు?
3. క్రైస్తవుల కొరకైన విడుదలగల ప్రవర్తన కోసం ఉన్న రెండు నమూనాలను తెలియజేయండి.
4. మోషే ధర్మశాస్త్రానికి మరియు క్రొత్త నిబంధనలో ఉన్న "జీవ నియమానికి" మధ్య ఉన్న విభాగాల తేడా ఏమిటి?
5. మనం జీవించే సమాజంలోని ఆచార నాగరికతను క్రైస్తవులుగా ఎందుకు అర్థం చేసుకోవాల్సి వుంది?
6. ఒక దేశం ఎల్లప్పుడూ దేవుని జ్ఞానం చేత పరిపాలించబడటం అనేది ఎందుకని సాధ్యం **కాదు?**
7. ఈ పాఠంలో చెప్పబడిన "ప్రత్యక్ష సూత్రం" (సామెత) (axiom) ఏమిటి?
8. లోక సమాజాలను కమ్ముకున్న లైంగిక దుర్నీతి బారిన పడకుండా క్రైస్తవులు ఎలా తప్పించుకోగలరు?
9. భక్తిహీనమైన కోర్టులకు వెళ్లకుండా క్రైస్తవులు తమ వ్యాజ్యెములను ఎలా సరిచేసుకుంటారు?
10. దేవుడు నియమించిన వివాహ నిబంధన అనేది క్రైస్తవులకు ఎలా అన్వయించ బడుతుందో అలాగే లోకంలోనికి ప్రజలకు ఎందుకు అన్వయించబడుతుందో ఒక కారకాన్ని తెలియజేయండి.
11. 1 కొరింథీ. 7:14 పట్ల మీ అవగాహనను తెలియజేయండి.
12. విగ్రహాలయాలతో బాగా నిండిపోయిన పట్టణంలో పుట్టి పెరగటం అనేది ఒక బిడ్డను ఎలా ప్రభావితం చేస్తుంది?
13. విగ్రహారాధన అతి సాధారణమైయున్న ఒక పట్టణంలో నివసించడానికి సంబంధించి మనస్సాక్షి అంశాన్ని గూర్చి పౌలు ఎందుకని అంత వివరంగా చెప్తున్నాడు?
14. ప్రక్కన పెట్టడం (bracketing) అంటే అర్థం ఏమిటి? అది సువార్తీకరణలో ఎలా పని చేస్తుంది?
15. క్రైస్తవులు "ప్రక్కన పెట్టని" కొన్ని సంగతులను పేర్కొనండి.
16. దేవుడు, క్రీస్తు, పురుషుడు మరియు స్త్రీ అనే క్రమ పద్ధతిని అనుసరించే ఆలోచనతో పౌలు తలమీద ముసుకు అనే అంశాన్ని పరిచయం చేసాడు. ఈ క్రమ పద్ధతి అనేది అన్ని సంస్కృతులలోను అశ్రద్ధ చేయబడకూడదు, కాని తల మీద ముసుకు అనేది కొన్ని స్థలాల్లో ఆచరించవచ్చు మరికొన్ని స్థలాల్లో అవసరం ఉండదని మనం ఎందుకు అంటున్నాం?
17. ముందు జరిగిన చారిత్రక సంఘటన అంటే అర్థం ఏమిటి?
18. ఒక లేఖనం మన ప్రభువు నుండి వచ్చిన ఆజ్ఞ అయితే నిశ్చయించుకోవడానికి ఈ పాఠం కొరకైన వాక్య భాగాన్ని మనం చదివేటప్పుడు క్రైస్తవులుగా అనుసరించ వలసిన ఒక నియమం ఏమిటి?